క్లుప్తంగా

సెక్టోరియల్ అధికారులకు అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న శైలేందర్

ఖమ్మంరూరల్: ఎన్నికల నిర్వహణపై నియోజకవర్గంలోని సెక్టోరియల్ అధికారులతో బుధవారం పోలింగ్ సమయాల్లో టెక్నికల్ సమస్యలు వచ్చినప్పుడు చేయాల్సిన చర్యలపై ఖమ్మంలోని మహిళా డిగ్రీ కళాశాలలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంఎల్‌టీ శైలేందర్ మాట్లాడుతూ.. గతంలో ఉన్న అన్ని పోలింగ్ స్టేషన్లతో పాటు ఓటర్లకు అందుబాటులో ఉండేలా ఈ సారి కొత్తగా మరికొన్ని పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో ఉన్న వసతులను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. గతంలో ఉన్న ఓటింగ్ శాతం కంటే ఈ దఫా మరింత ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు గ్రామాల్లో ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై కళాకారులచే అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఓ రాజేశ్వరి, డీటీ రవీందర్, సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచిలో పోలీసుల కవాతు



కవాతులో పాల్గొన్న ఏసీపీ, సిబ్బంది

కూసుమంచి: ఎన్నికల సందర్భంగా కూసుమంచిలో బుధవారం కూసుమంచి పోలీసులు సీఆర్పీఎఫ్ జవాన్లతో కలిసి కవాతు నిర్వహించారు. ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి ఈ కవాతును ప్రారంభించాక మాట్లాడారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వినియోగించుకునేలా పోలీసులు భద్రత కల్పిస్తారని అన్నారు. ప్రజల్లో భయాన్ని పోగొట్టేందుకే ఈ కవాతును నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ సర్వనన్, కూసుమంచి, ఖమ్మంరూరల్ సీఐలు జితేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, ఎస్సైలు రమేష్‌కుమార్, శ్రీనివాస్, సతీశ్, వెంకటకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యాన్నదానం ప్రారంభం

ఖమ్మం అర్బన్: శ్రీ జ్యోతి స్వరూప అన్నప్రసాద సేవా సమితి, బోయపాటి ఈవెంట్స్ ఆధ్వర్యాన మమత ఆస్పత్రి రోడ్డులో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్పస్వామి గుడి ప్రధాన అర్చకులు శ్రీనారాణ నంబూద్రి, నందుల నర్సింహమూర్తిలచే బుధవారం ప్రారంభించినట్లు చైర్మన్ నల్లగట్ల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తోటకూరి శివయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు బోయపాటి శ్రీనివాసరావు, పరుచూరి రామకృష్ణ, ముత్తినేని సత్యం, పస్తం, అర్జున్‌రాజు, బొమ్మిశెట్టి కృష్ణమోహన్, గోపిశెట్టి శరత్, గురజాల లక్ష్మీనర్సయ్య, చిలుకూరు ఉపేందర్‌రావు, మేడారాపు శ్రీనివాసరావు, సంగోజి నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	లియో
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	భగవంత్ కేసరి
ఆదిత్య	మ్యాడ్
శ్రీనివాస	టైగర్, భగవంత్ కేసరి
సుందర్	గణపత్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	28	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	18	పాలకూర	3
పచ్చిమిర్చి	60		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	26	తోటకూర	2
దొండ	20		10
పొట్లకాయ	36	గోంగూర	2
చిక్కుడు	50		10
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	20	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		20
చామగడ్డ	36	పుదీన	1
క్యారెట్	46		20
క్యాప్సికం	66	-ఖమ్మం వ్యవసాయం	

ప్రచారాలపై పటిష్ట నిఘా..!

ప్రభుత్వ ఉద్యోగులపై ఈసీ ప్రత్యేక దృష్టి

- ఎన్నికల నియమావళి అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు
- ప్రచారంలో పాల్గొనకుండా నిబంధనలు
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న పరిశీలన బృందం
- దినసరి కూలీలపై సైతం వేటు



నేలకొండపల్లి: ఎన్నికల ప్రవర్తనా నియమావళి కచ్చితంగా అమలు అయ్యేలా ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. నాయకులు ఓటర్లను ప్రభావితం చేసేలా ఏ పనులు చేసిన కఠినంగా వ్యవహరించనుంది. అదేవిధంగా ప్రభుత్వం ఉద్యోగులు సైతం ప్రచారాలకు దూరంగా ఉండాలి. లేనట్లయితే ఎన్నికల సంఘం వారిపై కఠిన చర్యలు తీసుకోనుంది. అందుకు ప్రతీ నియోజకవర్గానికి వీడియో సర్వే లైన్స్, స్టాటిస్టికల్ సర్వేలైన్స్ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. రాజకీయ పార్టీల ప్రచార సమయంలో రికార్డింగ్ చేసిన వీడియోలను పరిశీలన బృందం అధికారులు ఎప్పటికప్పుడు వీక్షిస్తూ.. ఎవరైనా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రచారంలో పాల్గొన్నట్లు గమనిస్తే ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. ఆతర్వాత ఎన్నికల సంఘం ఆదేశాలతో సంబంధిత అధికారులపై వేటు వేయడం లేదా శాఖపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా సోషల్ మీడియాలో సైతం వీడియో మానిటరింగ్ బృందం అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తుంటారు. పార్టీలకు అనుకూలం, ప్రతికూలంగా ఎవరైనా పోస్టులు పెట్టినా ఎన్నికల సంఘం చర్యలకు బాధ్యులు కాక తప్పదు.

దినసరి కూలీలపై సైతం వేటు...

ఒక పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని గత రెండు రోజుల క్రితం నేలకొండపల్లి మండలానికి చెందిన చిరుద్యోగి (దినసరి కూలీ)ని సస్పెండ్ చేసిన విషయం విధితమై. ప్రభుత్వ అధికారులు ప్రచారంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్నా.. ఏ రాజకీయ పార్టీకి మద్దతుగా వ్యవహరించినట్లు ఆధారాలు లభించినా ఎన్నికల సంఘం తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సిందే. కేవలం కేటాయించిన విధులకు మాత్రమే అధికారులు పరిమితమైతే ఏ ఇబ్బందులు ఉండవు.

పోస్ట్ పెట్టినా... వీడియో తీసినా....

కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు ఏదో ఒక రాజకీయ పార్టీతో మాట్లాడేటప్పుడు తమ అభిప్రాయాలను చెబుతుంటారు. అలాంటి సమయాల్లో ఎవరైనా వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో పెడితే ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉన్నందున ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తోంది. నిరంతరం నిఘా ఉన్నందున్న రాజకీయ పార్టీలు ఏర్పాటు చేస్తే సమావేశాలకు వెళ్లడం, ఇష్టారీతిన మాట్లాడడం, విమర్శలు చేయడం వంటివి చేసే ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల సంఘం హెచ్చరిస్తోంది. ఉద్యోగుల కదలికలపై ఈసీ ప్రత్యేక నిఘా ఉంచింది.

నిబంధనలు ఇలా.....

- ప్రభుత్వ ఉద్యోగులు పార్టీల ప్రచారాల్లో పాల్గొనకూడదు.
- పార్టీల కండువాలు కప్పుకోవటం నిషేదం.
- సోషల్ మీడియాలో పార్టీలకు అనుకూలంగా, పోస్టులు పెట్టకూడదు.
- ఓటర్లను సైతం పలానా పార్టీకి ఓటు వేయాలని సూచనలు చేయకూడదు.
- ప్రచారంలో ప్రత్యక్షం, పరోక్షంగానూ పాల్గొనకూడదు.
- ఓటర్లను ప్రభావితం చేసేలా ఎలాంటి పనులు చేయకూడదు.
- ఆధారాలు లభిస్తే మాత్రం చర్యలు తప్పవు.

వెళ్లి రావమ్మా... దుర్గమ్మా...

వైభవంగా అమ్మవారి శోభాయాత్ర, నిమజ్జనం

తొమ్మిది రోజుల పాటు మండపాల్లో పూజలందుకున్న దుర్గాదేవి అమ్మవారిని బుధవారం ఆనందోత్సాహాల నడుమ వైభవంగా భక్తులు శోభయాత్రలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాలను పురవీధుల్లో ఊరేగిస్తూ.. మేళతాళాలు, డప్పు చప్పుళ్ల, డీజే సౌండ్స్, కోలాటాలు, నృత్యాలు, బాణాసంచా కాలుస్తూ పోలీసుల పర్యవేక్షణలో చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. ఈక్రమంలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. కాగా, నిమజ్జనం అనంతరం కొందరు అమ్మవారి ఆభరణాల కోసం పదరాని పాట్లు పడ్డారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరూరల్: వరంగల్ క్రాస్‌రోడ్‌లో అమ్మవారి ఊరేగింపు



తిరుమలాయపాలెం: పిండిప్రోలులో దుర్గామాత ఊరేగింపులో నృత్యాలు చేస్తున్న మహిళలు



నేలకొండపల్లిలో దోపుసేవ నిర్వహిస్తున్న భక్తులు



ఖమ్మంగాంధీచౌక్: పంపింగ్‌వెల్ రోడ్‌లో అమ్మవారి శోభయాత్ర



కూసుమంచిలో నిమజ్జనానికి తరలివెళ్తున్న అమ్మవారు



ఖమ్మంగాంధీచౌక్: నిమజ్జనాన్ని పర్యవేక్షిస్తున్న పోలీసులు



ఖమ్మంగాంధీచౌక్: జమ్మిబండపై భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



ఖమ్మంగాంధీచౌక్: మున్నేరు నదిలో క్రేన్ సహాయంతో నిమజ్జనం చేస్తున్న దృశ్యం



ఖమ్మంగాంధీచౌక్: నీటిలో సగం మునిగిన అమ్మవారి విగ్రహం



ఖమ్మంగాంధీచౌక్: అమ్మవారి విగ్రహాలకు ఉన్న ఇనుప స్టాండ్‌ను బయటకు తెస్తున్న యువకులు

వైభవంగా పంచ పాండవుల ఊరేగింపు..

కామేపల్లి: మండలంలోని పింజరమడుగు గ్రామంలో రెండు వందల ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన పంచ పాండవుల దేవాలయంలో దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన డప్పు వాయిద్యాల నడుమ ట్రాక్టర్‌పై పంచ పాండవుల ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగింపు చేశారు.



పంచ పాండవులను ఊరేగిస్తున్న గ్రామస్తులు

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని పలు డివిజన్ నుంచి పెద్ద ఎత్తున యువకులు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో 150 మందికి మంత్రి పువ్వాడ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఒసామా, మోయిజ్, వికార్, మోయిజ్, మోయిన్, అద్నాన్, అభుబాకర్ ఆశ్వాక్, జీషాన్, ఇమ్రాన్, జాయిన్, అషాద్ అలీ, హంజా, ఫైజాన్, షేట్, మల్లిక్, అసద్, అమాన్, రాంగోపాల్, అర్మాన్, సోహెల్, సల్మాన్, ముఖిన్, సాబేర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలిపారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయగలరని, భవిష్యత్ తరాలకు బాటలు వేసింది యువత కనుక ఇప్పుడు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు. తాను మంత్రిగా ఉన్న నాలుగేళ్ల కాలంలో ఖమ్మం ఇంత అభివృద్ధి జరిగిందని, గతంలో దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కాటా సత్యనారాయణ బాబ్జీ తదితరులు ఉన్నారు. అలాగే 39వ డివిజన్ కార్పొరేటర్ మదూరి ప్రసాద్ ఆధ్వర్యంలో మదూరి గోపాల కిషన్‌రావు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తామని ఆయన తెలిపారు.

మంత్రిపై ఆరోపణలు అవాస్తవం

ఖమ్మం సహకారనగర్: మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రైవేట్ విద్యాసంస్థలను బెదిరించినట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలంగాణ రికగ్నైజడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) జిల్లా అధ్యక్షుడు బొగ్గారపు రామచంద్రరావు, వివిధ పాఠశాలల యాజమాన్యాలు, బేబిమూన్ వీరన్న నిర్మల్‌హృదయ్ సాంబశివారెడ్డి, న్యూవిజన్ ప్రసాద్, హార్వెస్ట్ రవిమారుత్, గీతాంజలి అప్పారావు, రెజొనెన్స్ నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు, ఆక్స్‌ఫర్డ్ మతిన్, విన్‌ఫీల్డ్ పుల్లారావు, శ్రీకాంత్, కిషోర్, అభ్యసన గొల్లపుడి రాంప్రసాద్ తదితరులు ఒక ప్రకటనలో ఖండించారు. తమ మద్దతు మంత్రి పువ్వాడకు ఉంటుందని కాంగ్రెస్ చేసే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు.

మంత్రి గెలుపునకు విస్తృత ప్రచారం...

రఘునాథపాలెం: బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని చిమ్మపుడి, లచ్చిరాంతండా గ్రామాల్లో పార్టీ మండలాధ్యక్షుడు వీరు నాయక్, జెడ్పీటీసీ ప్రియాంక, వైస్ ఎంపీపీ గుత్తా రవిల ఆధ్వర్యాన బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పువ్వాడ అజయ్‌కుమార్ హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జాన, భద్రయ్య, దొంతు సత్యనారాయణ, సైదులు, తారాచంద్, మాలోతు సీతారాం, బాబిచంద్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



చిమ్మపుడిలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బీసీలను మోసం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్



సమావేశంలో పాల్గొన్న బీసీ జేఏసీ నేతలు

ఖమ్మంరాపర్తినగర్: ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీసీలకు టికెట్ ఇవ్వకుండా అవమానించాయని, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ జేఏసీ తరపున ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో అభ్యర్థులను పోటీకి దింపుతామని బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి టీవీ రాజు అన్నారు. బుధవారం చిట్టోజు రమేశ్ అధ్యక్షతన ఖమ్మంలో నిర్వహించిన బీసీ జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బావసారూప్యత గల పార్టీ సింబల్‌పై పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, అవమానాలు చూసైనా బీసీలంతా ఏకమై బీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ బీవీ రాఘవులు, గుండ్లపల్లి శ్రీనివాస్, పాగర్తి సుధాకర్, గుంజా రోశయ్య, తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, సిరికొండ సాయిరాం, దొడ్ల వెంకట్రామయ్య, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, చల్లా నాగులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

ఖమ్మం మయూరిసెంటర్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీలను కేవలం ఓటు బ్యాంకులా కాకుండా జిల్లాకు ఒక ఎమ్మెల్యే టిక్కెట్ అయిన కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పుల్లయ్య, వెంకటరామయ్య, మహేశ్, పాపారావు, నాగేశ్వరావు, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పోతగాని రమణకుమార్, రాంబాబు, శ్రీనివాస్, లక్ష్మీవరప్రసాద్, విజయ్, సురేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉన్నాం..

నేలకొండపల్లి: రానున్న ఎన్నికల్లో పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పార్టీ నేతలంతా కట్టుబడి ఉన్నామని సీపీఐ మండల సహాయ కార్యదర్శి పాల్తీయా శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని మంగాపురంతండాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది శూన్యమేనని ప్రజలను విస్మరించిన కేసీఆర్‌ను రానున్న ఎన్నికల్లో విస్మరించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మంగాపురంతండాకు చెందిన చిరుద్యోగి రాజుపై కొంతమంది రాజకీయ స్వార్థపరులు కక్షకట్టి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే రాజును విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గిరిజన సంఘం ఆధ్వర్యాన ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రాములు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల యుద్ధభేరి కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖమ్మం మయూరిసెంటర్: నవంబర్ 5న హైదరాబాద్ ఇందిర పార్కు వద్ద నిర్వహించే మాదిగల యుద్ధభేరి సభకు సంబంధించిన కరపత్రాలను బుధవారం ఖమ్మంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ లంక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని ఇచ్చిన హామీ రెండు దఫాలుగా గెలిచినా వర్గీకరణ చేయలేదని అన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనైనా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ నాయకులకు గ్రామాల్లో తిరగనివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్‌వీఆర్, మాతంగి శ్రీను, మోదుగురాజు, రాజశేఖర్, మహాలక్ష్మి, జయరాజ్, ప్రవీణ్, సురేష్, పద్మ, నాగేశ్వరావు, ఎస్‌కె.ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మలే..

ఖమ్మంవన్‌టౌన్: జిల్లాను అన్ని రంగాల్లో ముందు తీసుకెళ్లి హితోధికంగా అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకే దక్కుతుందని కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల, లకావత్ సైదులునాయక్, సుడా డైరెక్టర్ ఖాదర్‌బాబా, కాంగ్రెస్ నాయకులు చావా నారాయణరావు, పోట్ల వీరేందర్, కొప్పెర ఉపేందర్‌లు అన్నారు. బుధవారం నగరంలోని తుమ్మల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సుడా పేరుతో వెంచర్ల యజమానులను బెదిరించి రూ.కోట్లు వసూలు చేశారన్నారు. ఎప్పుడో 2004లో వేసిన వెంచర్ల యజమానులను బెదిరించారన్నారు. మీ అనుచరులు చేసిన కబ్జాలన్నింటిని వెలికితీస్తామని, ఎవ్వరినీ వదిలే ప్రసక్తిలేదన్నారు. లకారం ట్యాంక్‌బండ్, కొత్త బస్టాండ్, నగరపాలక సంస్థ కార్యాలయం, గోళ్లపాడు చానల్ సుందరీకరణ తదితర అభివృద్ధి పనులన్నీ తుమ్మల హయాంలో చేసినవేనన్నారు. డీపీఆర్ లేకుండా గోళ్లపాడు చానల్ ఎస్టిమేషన్ ఇష్టారీతిన పెంచుకుని కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని వారు ఆరోపించారు. మా మీద పెట్టిన అక్రమకేసులపై బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. ఈక్రమంలో పార్టీలో చేరనందుకు తనపై మంత్రి అజయ్ తప్పుడు కేసులు బనాయించారని కాంగ్రెస్ నాయకుడు నరేందర్ తెలిపారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు

నీచరాజకీయాలకు పాల్పడొద్దు..




మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి/ఖమ్మంరూరల్: రాత్రి సమయాల్లో ఊళ్లమీద పడి కొందరు కాంగ్రెస్ నాయకులు బలవంతంగా పార్టీ కండువాలు కప్పి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గైగోళ్లపల్లి గ్రామంలో బుధవారం పర్యటించిన ఎమ్మెల్యే పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులతో మాట్లాడారు. తన వద్దకు ఎవరు వచ్చినా నావాళ్లు అనుకుని పనిచేశానని, ప్రతి ఇంటికి వెళ్లి ఓటు అడిగే హక్కు తనకు ఉందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు రాత్రి 11 గంటలకు తమ ఊరు వచ్చి కొందరికి పార్టీ కండువాలు కప్పారని, నలుగురు పోతే నలభైమందిని వేరే పార్టీ నుంచి తీసుకొస్తామని చెప్పినట్లు గ్రామ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. కాగా, మంగళవారం రాత్రి కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి సమక్షంలో పార్టీలో చేరిన గోవర్ధన్‌రెడ్డి, ఎల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి తాము కందాళ వెంటే ఉంటామని తిరిగి బీఆర్ఎస్‌లోకి రాగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ ఎవరినీ కించపరచకుండా, కేవలం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను మాత్రమే ప్రచారం చేయాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నాయుడుపేటలో గల ఓ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్‌తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ శ్రీనివాస్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాంకుమార్, ఎంపీటీసీ మంగ్యానాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సమావేశాన్ని జయప్రదం చేయండి

ఖమ్మంమయూరిసెంటర్: ఈ నెల 29న ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించబడుతున్న సీపీఐ ఖమ్మం నియోజక వర్గ సమావేశాన్ని జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్.కె.జానీమియా తెలిపారు. బుధవారం మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల 30న జరగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సంబంధించి పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేసేందుకు నియోజక వర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశం, రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులను ప్రజలకు వివరించి చైతన్యవంతులను చేసే క్రమంలో సీపీఐ సభలు, సమావేశాలు నిర్వహించనుందని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం, పోటు కళావతి, నాయకులు గాదె లక్ష్మీనారాయణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, బోడా వీరన్న పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జానీమియా